# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మంగళవారం16 ఏప్రిల్ 2024 పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


## వాలంటీర్లు వలసలు ప్రారంభం.....

**రాజీనామా చేసి తెలుగుదేశం లోకి.**

**బెడిసి కొట్టిన వైస్సార్సీపీ వ్యూహం.**

నెల్లూరు ప్రతినిధి మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్). వాలంటీర్లు తమ పార్టీ ఆస్తి, తమ విజయం కోసం పని చేస్తారని చెప్పుతున్నా వైస్సార్సీపీ కి ఎదురుదెబ్బ తగిలింది. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి గ్రామస్థాయి నేత వరకు వాలంటీర్లతో రాజీనామా చేయించి వారిని పోలింగ్ స్టేషన్ లలో ఏజెంట్ లను ఉంచాలానే వ్యూహం బెడిసి కొట్టుతుంది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో వాలంటీర్లు వలసలు ప్రారంభమైన వైనమిది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లో ఎన్నికల వేడి తీవ్రమయం దాల్చుతుంది. మొన్నటి వరకు అధికార పక్షం నేతలను, కార్యకర్తలను టార్గెట్ చేసి తమ పార్టీ లో చేర్చుకుంటున్న తెలుగుదేశం పార్టీ తాజాగా వాలంటీర్లు పై వలసల వల విసురుతుంది. మొదటగా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం లోని 40మంది వాలంటీర్లు రాజీనామా చేసి నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ల



తెలుగుదేశం పార్టీ లోకి వాలంటీర్లు చేరిన ఫైల్ ఫోటో

సమక్షంలో తెలుగుదేశం పార్టీ లో చేరిపోయారు. దీంతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు నియోజకవర్గం లోని బుచ్చిరెడ్డి పాలెం, కోవూరు, కొడవలూరు, ఇందుకూరుపేట మండలాలలోని వాలంటీర్లు పై దృష్టి సారించారు

**వాలంటీర్లకు గిరాకీ.......**

50కుటుంబాలకు ఒకరు చొప్పున వైస్సార్సీపీ ప్రభుత్వం వాలంటీర్లు గా తమ పార్టీ కి చెందిన వారిని నియమించుకుంది. వీరు పెన్షన్ లు ఇంటికి తీసుకొని వెళ్లడం తో పాటు సంక్షేమ పథకాలు వచ్చే విదంగా వాలంటీర్లు చూసుకుంటూ వారితో పరిచయాలు పెంచుకున్నారు. వీరితో ఎన్నికల్లో పని చేయించి లబ్దిపొందాలనే వైస్సార్సీపీ

మిగతా 2లో

## నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

**నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం**

**- ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం**

**- అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆర్వో కార్యాలయాలు, పార్లమెంటుకు కలెక్టరేట్‌లో నామినేషన్ల స్వీకరణ**

**- ఈనెల 25 వరకు నామినేషన్లు**

**- ఈనెల 26న స్క్రూటినీ,**

**- 29 వరకు ఉపసంహరణకు గడువు**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ వెల్లడి**




నెల్లూరు, (కలెక్టరేట్ ) మేజర్ న్యూస్ 2024 సార్వత్రిక ఎన్నికలకు జిల్లావ్యాప్తంగా ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభవుతుందని, నామినేషన్ల స్వీకరణలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌లో కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు, లోక్‌సభ నియోజకవర్గానికి నెల్లూరు కలెక్టరేట్‌లోని ఆర్వో కార్యాలయం లో నామినేషన్ లు స్వీక రిస్తారన్నారు. కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారులు ఫామ్%-%1 నోటిఫికేషన్‌ను ఈనెల 18న విడుదల చేస్తారన్నారు. ఈనెల 18 నుంచి 25వరకు ప్రభుత్వ సెలవులు మినహాయించి మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని చెప్పారు. ఈనెల 26న నామినేషన్ల స్క్రూటిని, 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువుగా కలెక్టర్ చెప్పారు. ఉపసంహరణ అనంతరం పోటిలో నిలిచిన అభ్యర్థులను ఫామ్%-%7ఎ ద్వారా ప్రకటిస్తామన్నారు. మే 12వరకు పోస్టల్ బ్యాలెట్లు, శిక్షణ మొదల్కెన ఎన్నికల ప్రక్రియ కార్యకలాపాలు యధావిధిగా కొనసాగుతున్నాయన్నారు. మే 12న పోలింగ్ సిబ్బందికి ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు, స్టేషనరీ ఇతర పోలింగ్ సామాగ్రి అందజేస్తామని, ముందుగా నిర్ణయించిన రూట్ మ్యాప్ మేరకు ఆయా పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని వాహనాల్లో పంపనున్నట్లు చెప్పారు. మే 13 పోలింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు.

**ఓటింగ్ శాతం పెంచడమే ప్రధాన లక్ష్యం**

జిల్లాలో గతానికి కంటే ఎక్కువగా ఓటింగ్ శాతం పెంచడమైన ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ హరి నారాయణన్

మిగతా 8లో

## 80వేల ఇళ్లు తిరిగా..

**- నిరుపేదల కష్టాలు,బాధలు తెలుసుకున్నా**

**- పిల్లల భవిష్యత్ బాగుండాలంటే పరిశ్రమలు రావాలి**

**- రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం ఒక్క చంద్రబాబుకే సాధ్యం**

**- మే 13న సైకిల్ గుర్తుపై రెండు ఓట్లేసి నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా గెలిపించండి**

**- పేదలందరికి అండగా ఉంటాం**

**- 51వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజలకి హామీ**

నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్) ఇప్పటి వరకు 80వేల ఇళు తిరిగానని, నిరుపేదల కష్టాలు, బాధలు అన్నీ తెలుసుకున్నానని, తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా... ఆయన నెల్లూరు నగరం 51వ డివిజన్ కపాటిపాళెంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా నారాయణకి అడుగడుగునా



పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. డివిజన్‌లోని ఇంటింటికెళ్లి...2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకి తెలియజేశారు. చంద్రబాబు ప్రవేశ పెట్టిన టీడీపీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ డివిజన్లో నివసించే ప్రజల ఆర్థిక పరిస్థితి చాలా తక్కువగా ఉందన్నారు. అధిక శాతం చిన్న చిన్న పనులు

మిగతా 8లో

## అరాచకపాలన వద్దు -అభివృద్ధిపాలన ముద్దు

**-నిందితులు కావాలా....నిష్కళంకులు కావాలా....**

**-విజయం చేకూర్చాలిసేవచేసే అవకాశం ఇవ్వాలి**

**-మాజీ మంత్రి "ఆనం"**

ఆత్మకూరు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సాగుతున్న అరాచకపాలన వద్దు, అభివృద్ధిపాలన ముద్దుగా అందరూ భావించాలని, ఈఎన్నికల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న



నిందితులు ప్రజాప్రతినిధులుగా కావాలా, నిరంతరం ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసే నిష్కళంకులు కావాలా అందరూ ఆలోచించాలని ,అందరూ ఆదరించి అభిమానిస్తే అన్నివర్గాల

మిగతా 3లో

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

వింజమూరు (మేజర్ న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు . సోమవారం వింజమూరు పట్టణంలోని విఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొప్పుల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మంగళవారము ప్రజలతో చర్చించి వారి సమస్యలు పరిష్కరిస్తారు అన్నారు. నిరక్షరాస్యత రూపుమాపడానికి ప్రత్యేక కార్యక్రమం చేపడతామని తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.డిగ్రీ చదివిన ప్రతి ఒక్కరికి వృత్తి నైపుణ శిక్షణ ఇచ్చి వారికి 8000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామ న్నారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన ఈ పది సంవత్సరాలలో నిరుద్యోగం బాగా పెరిగిందని ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు ఆస్తులుగా మార్చారని ఏద్దేవా చేశారు . కాంగ్రెస్ పార్టీ ఒక ప్రాంతీయ పార్టీ కాదని నేషనల్ పార్టీ అని ఏదైనా సాధించాలంటే రాహుల్ గాంధీ లాంటి బలమైన నాయకులు కావాలని ఆయన తెలియజేసారు . మహిళల ఆదాయం పెంచేందుకు ప్రత్యేక కార్యచరణ ప్రకటించి ప్రతి పేద కుటుంబానికి 8500 ఇస్తామని తెలిపారు. ఇదే కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 500 పై పడిన చెరువులు ఉంటే ఒక్క ఉదయగిరి నియోజకవర్గంలోనే 275 చెరువులు ఉన్నాయన్నారు . మరీ చెరువులన్నిటికీ కూడా నీరు వచ్చే అవకాశం ఉంది కానీ ఏ ఒక్క ప్రభుత్వం కూడా తీసుకు రావట్లేదు ఇదిలా ఉంటే పైనుంచి బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని అధికారాన్ని మొత్తాన్ని కూడా చెప్పు చేతల్లో పెట్టుకొని ఈరోజు ఆడిస్తుంది





ఆయన అగ్రహారం వ్యక్తం చేశారు . కేంద్ర ప్రభుత్వానికి నచ్చకపోతే ఈడి లేకపోతే సిబిఐ కేసు అంటున్నారు మరి ఈడీ కేసు సిబిఐ కేసు పెడతారంటే ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న వ్యక్తి కూడా భయపడాల్సిన పరిస్థితి ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వంలో ప్రాంతీయ పార్టీలు అధికారంలో లేరు కాబట్టి భయపడాల్సిన పరిస్థితి.అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితి అలాంటి పరిస్థితి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ వస్తే అద్భుతమైనటువంటి ఆంధ్ర ప్రదేశ్ మనం చూడబోతమన్నారు ఈ కార్యక్రమంలో ఏఐసిసి నేషనల్ వార్ రూమ్ ఇంచార్జ్ తుహీన చంద్ర శేఖర, ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ నేషనల్ చైర్మన్ రాజేష్ లిలోతియా, మద్దూరి రాజగోపాల్ రెడ్డి, కలిగిరి మండల కన్వీనర్ పులి వెంకటేశ్వర్లు, రోడ్డ బాలాజీ, సిపిఎం నాయకులు భాస్కర్, దుత్తలూరు మండల కన్వీనర్ ఇల్లు కిష్టయ్య, వింజమూరు మండల కన్వీనర్ ఎం జగదీష్ రెడ్డి ఆవుల శ్రీనివాసరెడ్డి కోలా చినమాల కొండయ్య కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అబ్జర్వర్ దొబ్బేటి రమేష్, కలి మేలి పవన్ కుమార్, దివి నరేంద్ర చౌదరి, గుమ్మా మానస, రిశ్వాన్, హజరత్, వసీం తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు నియోజకవర్గం

## ప్రజాసేవ మా లక్ష్యం - వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్)**ప్రజలకు సేవ చేసేందుకు తాము ఎప్పుడూ ముందు ఉంటామని నెల్లూరు పార్లమెంటు ఎన్డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. నెల్లూరు లోని బీవీ నగర్ లో ఉన్న జివిఆర్ఆర్ కళాశాల ఆవరణలో దేవిరెడ్డి శారద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించే దేవిరెడ్డి శారద సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింహపురి వైద్య సేవా సమితి నిర్వహించనున్న ఈ ఆసుపత్రిని దేవిరెడ్డి శారద ట్రస్ట్ నిర్మించనుంది. ఈ శంకుస్థాపన సందర్భంగా ఏపాటు చేసిన వేదికపై వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు గత 15 ఏళ్లుగా సింహపురి వైద్య సేవా సమితితో అనుబంధం ఉందన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు తానెప్పుడూ ముందు ఉంటానని స్పష్టం చేశారు. గతంలోనూ ఈ సమితికి పలు విధాలుగా సహాయ సహకారాలు అందించినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా డిఎస్ఆర్ ట్రస్ట్ ఫౌండర్, ఛైర్మన్ దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డికి, ప్రభాకర్‌రెడ్డికి, సింహపురి వైద్య సేవా సమితి ఛైర్మన్ సీతారామిరెడ్డికి, ఇతర ముఖ్య సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నమస్కారం. కామన్ మ్యాన్ కి కార్పొరేట్ వైద్యం అనేదే డీఎస్ఆర్, సింహపురి వైద్య సేవా సమితి లక్ష్యమన్నారు. 2021 నుంచి డీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు.
డీఎస్ఆర్ ట్రస్ట్ ఇలాగే మరింత మందికి సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. అదేవిధంగా సింహపురి వైద్య సేవా సమితికి తన సహాయ సహకారాలు అన్నివేళలా ఉంటాయన్నారు.

## ప్రతి ఇంటికి సురక్షిత, తాగునీరు అందిస్తాం

## - పొంగూరు రమాదేవి



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందిస్తామని నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి తెలిపారు. నెల్లూరు నగరం 52వ వ డివిజన్ రంగనాయకులపేట, గోపురం వీధి, 5వ డివిజన్ జాకీర్ హుస్సేన్ నగర్ ,ఎస్వీఆర్ స్కూల్ పలు ప్రాంతాలలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పొంగూరు నారాయణ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు నారాయణ, వి పి ఆర్ ఆశీర్వదించాలని . ప్రజలను కోరారు అనంతరం రమాదేవి మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు నగర అభివృద్ధి ప్రదాత అయినటువంటి నారాయణ సార్ ను గెలిపించుకోవాలని, ఆల్రెడీ డిసైడ్ అయ్యామని నగర ప్రజలు తమకు భరోసా ఇస్తున్నారని, ఈ ప్రాంత ప్రజలు దోమలు, మంచినీటి సమస్యను తెలిపారని, . తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు నగర శానసభ్యులుగా పోటీచేస్తున్న పొంగూరు నారాయణని మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు . ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాలంటీర్లు వలసలు ప్రారంభం.....

పార్టీ ఆలోచనలకు ఎన్నికల కమిషన్ అడ్డుకట్ట వేసింది. ప్రస్తుతం వాలంటీర్ల చేత రాజీనామా చేయించి పోలింగ్ ఏజెంట్ లుగా నియమించుకొని లబ్ది పొందాలని వైస్సార్సీపీ పార్టీ ప్రయత్నాలు ప్రారంభించింది. వారితో మీటింగులు పెట్టి రాజీనామాలు చేయాలనీ వత్తిడి పెంచింది. ఇదే సమయంలో ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు తమ వాలంటీర్ల వ్యవస్థ కు వ్యతిరేకం కాదని తమ ప్రభుత్వం వస్తే వారికి జీతాలు 10వేలు కు పెంచుతామని ప్రకటించడం తో వాలంటీర్లను ఆలోచన లో పడవేసింది. వైస్సార్సీపీ నేతలు తమను వారి ఇంటిలో పని మనిషి గా వాడుకొన్న విషయం ను గుర్తు చేసుకొంటూ పలుచోట్ల రాజీనామా చేసేందుకు తిరస్కరిస్తూ వస్తున్నారు. ప్రస్తుతం వాలంటీర్ లు తెలుగుదేశం పార్టీ బాట పట్టడం తో వందలాది మంది ఆలోచనలో పడ్డట్లు సమాచారం. కళ్ళు తెరుచుకున్న వైస్సార్సీపీ పెద్దలు వాలంటీర్ లు మీద వత్తిడి తగ్గించి ప్రేమగా మాట్లాడుతూ కొంత మొత్తం డబ్బులు ఇస్తామని హామీ ఇస్తున్నట్లు సమాచారం. తెలుగుదేశం పార్టీ వారు కోవూరు నియోజకవర్గం ను ఆదర్శం గా తీసుకొని తమ తమ నియోజకవర్గాలలో వాలంటీర్లను తమ వైపు తీసుకొనేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. దీంతో ఒక్కసారి గా వాలంటీర్లకు డిమాండ్ పెరిగిపోయింది. రెండు ప్రధాన పార్టీ నేతలు తమ చుట్టూ తిరుగుతుండడం తో వాలంటీర్లు తమ డిమాండ్ లను వారి ముందు ఉంచుతున్నట్లు సమాచారం.

## రాబోయే ఎన్నికల్లో ప్రజలే బటన్ నొక్కి జగన్ కి బుద్ధి చెబుతారు

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి.



**నెల్లూరు (స్టోన్ హౌస్ పేట)**నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికలలో సైకో పరిపాలనకు స్వస్తి పలుకుతూ సైకిల్ పాలనకు ప్రజలు స్వాగతం పలకడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కొరవడిందని స్పష్టంగా తెలుస్తుందన్నారు, పోలీస్ వ్యవస్థలో సమర్థవంతమైన అధికారులు ఉన్నారని వైకాపా ప్రభుత్వం వారి చేతులను కట్టేస్తు చట్టాన్ని వైయస్ జగన్ తమ చేతుల్లోకి తీసుకుంటున్నారని ఆరోపించారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు వైయస్ జగన్ బటన్ నొక్కి అభివృద్ధి సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని చెప్పడం హాస్యాస్పదం అన్నారు అదే బటన్ నొక్కి మే 13న పోలింగ్ బూత్లో వైఎస్సార్సీపీకి అపజయాని కలిగించి వైఎస్ జగన్ ఇంటికి పంపించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఖాతాలోకి వేసుకున్న అన్నారు రాష్ట్రాన్ని అవినీతి అరాచక అంధకార ఆంధ్ర ప్రదేశ్ నీ చేశారని అదేవిధంగా గత ప్రభుత్వంలో 3.5 లక్షలు అప్పులను జగన్ ప్రభుత్వం వచ్చాక 12 లక్షలు అయిందని సగటున ఒక వ్యక్తి పైన 2.5 లక్షల రుణభారం మోపారని , జగన్ సక్సెస్ఫుల్ సీఎం అని చెప్పుకుంటున్నారని కానీ ఆయన కేవలం స్టిక్కర్ల సీఎంగా మిగిలిపోయారని, ప్రజలను ఓటు అడిగే హక్కు జగన్మోహన్ రెడ్డి కోల్పోయారని అదేవిధంగా తులసి వనంలాంటి తిరుపతి క్షేత్రం నీ గంజాయి వనంగా మార్చిన ఘనత జగన్ కే దక్కుతుందని ఆయన ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది ఎన్డీఏ కూటమి అని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి, నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్సీ పెంచలయ్య ,నరసింహనాయుడు, ప్రధాన కార్యదర్శులు, విజయ్, రాజేష్, యశ్వంత్ సింగ్, నెల్లూరు రూరల్ కన్వీనర్ ఈశ్వరయ్య, ఓబిసి రాష్ట్ర జోనల్ ఇంచార్జ్ ముక్కు రాధాకృష్ణ, జిల్లా కార్యదర్శులు, పరశురాం ,చిలకా ప్రవీణ్ కుమార్, మోర్చ అధ్యక్షులు యాకసిరి ఫణి రాజు, అశోక్, మండల అధ్యక్షుడు వెంకటేష్, బీజై యం జనరల్ సెక్రెటరీ నవీన్ పాల్గొన్నారు.

## ప్రజారంజక పాలనతోనే వైఎస్సార్సీపీలో చేరికలు



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :**ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రజారంజక పాలన కారణంగానే పార్టీలో చేరికలు భారీగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 17వార్డుకు చెందిన ముస్లీం మైనారిటిలు, టీడీపీ నాయకులు 170 మంది వైఎస్సార్సీపీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్నంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ జగన్ పరిపాలనకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని ప్రజలు అభిమానులుగా మారుతున్నారని అన్నారు. ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న తలంపుతో అందరూ మెచ్చిన సంక్షేమపథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలంతా అండగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పి చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, వైసీపీ నాయకులు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, కొండా వెంకటేశ్వర్లు, అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, నాగులపాటి ప్రతాప్ రెడ్డి, డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, సయ్యద్ జమీర్ బాషా, సుధాకర్ రెడ్డి, రహీం, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## ఏదేమైనా పవన్ కళ్యాణ్ వెంటే మా పయనం



**(నెల్లూరు మేజర్ న్యూస్)** జనసేనఅధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చెప్పిన విధంగా ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకుంటాం అంటూ వెంగల్ రెడ్డి పల్లి లో జనసేన పార్టీలోకి చేరికలు ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ జిల్లా లోని నియోజకవర్గాల్లో అధ్యక్షులు ఆశయాలని నమ్మి ఈ రోజు పార్టీలో చేరుతున్న యువతని సాదరంగా ఆహ్వానిస్తున్నాం రేపటి భవిత కోసం కష్టపడగలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ ని నమ్మి వస్తున్న యువత కు అభినందనలు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏర్పరచుకున్న పొత్తుకు మద్దతు తెలిపి మీ ఓట్లే కాకుండా వారి చుట్టుపక్క వాళ్ళని ప్రభావితం చేసి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించాల్సిందిగా పిలుపునిచ్చారు అనంతరం రాష్ట్ర రాష్ట్రంలో కీలక సమస్యలను పరిష్కరించే దిశగా సూపర్ సిక్స్ గ్యారంటీలు ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వెంకటగిరి నియోజకవర్గం వెంగల్ రెడ్డి పల్లి లో జనసేన,తెలుగుదేశం, బిజెపిల ఉమ్మడి అభ్యర్థి కురుగొండ లక్ష్మీ ప్రియ ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అంటూ స్థానిక జనసేన నాయకులు హరి,రాధమ్మ, తోట కృష్ణయ్య,మరియు ఇతర జనసేన తెలుగుదేశం నాయకులతో కలిసి ప్రచారం లో పాల్గొనడం జరిగింది.

## పోలింగ్ విధులు సమర్థవంతంగా నిర్వహించండి

## - పి ఓ, ఏపీవో శిక్షణ తరగతులను పరిశీలించిన

## కలెక్టర్ హరి నారాయణన్




**నెల్లూరు, (కలెక్టరేట్) మేజర్ న్యూస్** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ విధులకు హాజరయ్యే పి ఓ లు, ఏపీవోలు ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా పోలింగ్ విధులను నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పిలుపునిచ్చారు. సోమవారం నెల్లూరు నగరంలోని డీకే డబ్ల్యూ కళాశాల, వి ఆర్ లా కళాశాలలో నిర్వహించిన పోలింగ్ అధికారుల శిక్షణా తరగతులను కలెక్టర్ పరిశీలించారు. డీకే డబ్ల్యూ కళాశాలలో శిక్షణా తరగతులను పరిశీలించిన కలెక్టర్ పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట నెల్లూరు, నెల్లూరు రూరల్ రిటర్నింగ్ అధికారులు వికాస్, మలోల, ఏ ఆర్ ఓ జీవి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## విజయ్ సాయి రెడ్డి తో మన ఎమ్మార్పీఎస్ నేతల భేటీ



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్ క్యాంపు కార్యాలయంలో ఎంపీ విజయసాయిరెడ్డి తో మన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లాల శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు పల్లాల సునీత నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరు రత్నం లు సోమవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మన ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు ముట్లూరు సుబ్రహ్మణ్యం, జిల్లా ప్రధాన వంగూపురి రవి, టిపి గూడూరు మండలాధ్యక్షుడు తాళ్లూరు పృథ్వీ తేజ, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు రమణ రాజు, ఆదూరి దామోదర్, పల్లాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# కోవూరు నియోజకవర్గం

# మాటల్లో కాదు.. చేతల్లో అభివృద్ధి చేసి చూపిస్తా

## - కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డిప్రశాంతి రెడ్డి

**విడవలూరు మేజర్ న్యూస్.** తాను మాటలు చెప్పే వ్యక్తిని కాదని చేతల్లో అభివృద్ధి చేసి చూపుతానని కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు మండలంలోని పార్లపల్లి గ్రామంలో సోమవారం కోవూరు టిడిపి ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి తో కలసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా ఆమెకి టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు స్వాగతం పలికారు . అనంతరం ప్రతి ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారం చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైతే గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అదేవిధంగా పార్లపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్లు, కుళాయి కనెక్షన్లు, డ్రైనేజీలు, కరెంట్ స్తంభాలు, సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. అదేవిధంగా ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీ చేస్తున్నారనీ తాను



ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని మీ అమూల్యమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి మమ్మల్ని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో. బెజవాడ గోవర్ధన్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి ,పాశం శ్రీహరి రెడ్డి, చెముకుల చైతన్య, సత్యం రెడ్డి, బాలకృష్ణ, చంద్రారెడ్డి, బిజెపి నాయకులు నాగేంద్ర, సర్పంచ్ స్వాతి తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా జగనన్న పాలన



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-** సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని రాబోయే ఎన్నికలలో మళ్లీ ఫ్యాన్ గుర్తు పై ఓటు ముద్ర వేసి జగనన్నను ముఖ్యమంత్రి చేయాలని కోవూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి సతీమణి నల్లపురెడ్డి గీతారెడ్డి, నల్లపురెడ్డి పూజా రెడ్డి అన్నారు. నగర పంచాయతీలోని 14వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విద్య వైద్య రంగాలకు ఇస్తున్న ప్రాధాన్యత గుర్తించాలని పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నగర పంచాయతీలు గడప గడపకు ఎన్నికల ప్రచారం వైఎస్ఆర్సిపి నేతలతో ప్రచారం నిర్వహించారు. చంద్రబాబుకు ఓట్లు వేస్తే సంక్షేమ పథకాలు రావని అవ్వ తాతలు అందరూ సచివాలయం వద్దకు వెళ్లి కాపు కాశి పింఛన్లు తెచ్చుకోవలసిన పరిస్థితి వస్తుందని ఆమె తెలిపారు . జగనన్న ముఖ్యమంత్రి అయితే అన్ని పథకాలు మన ఇంటి వద్దకే వస్తాయని అభివృద్ధి కూడా జరుగుతుందని తెలిపారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి తో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వస్తున్నాయని వచ్చే ఎన్నికలలో తిరిగి గెలిపించాలని ఆమె కోరారు. ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు బటన్ లో నొక్కి ప్రయోజనం కల్పించినట్లు ప్రతి ఒక్కరు ఫ్యాను గుర్తుపై రెండు బటన్ నొక్కి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా విజయ సాయి రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి, కౌన్సిలర్లు ప్రమీలమ్మ, మూర్ల జయంతి, మల్లారెడ్డి, యానాద్ రెడ్డి, మోర్ల మురళి, షకీలా బేగం, డాక్టర్ అల్లా బక్షు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా గున్నా స్నేహలత



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:** కోవూరు నియోజకవర్గ ప్రభుత్వ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా గున్న స్నేహలత పోటీ చేయనున్నారు. సోమవారం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు జొన్నవాడ దేవస్థానంలో ప్రత్యేక పూజలు అనంతరం ఆమెకు బీఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా దాసరి చెన్నకేశవులు మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకులు భీమారావు యశ్వంత్ అంబేద్కర్ అంబేద్కర్ లక్ష్యంలో భాగంగా భిన్న వర్గాలు బడుగు బలహీన వర్గాలు కులాలకు మతాలకు అతీతంగా పేదలందరూ రాజకీయ శక్తిగా ఏర్పడి సామానులను చట్టసభల్లోకి పంపించే విధంగా ఈ పార్టీని స్థాపించడం జరిగిందన్నారు ఈ పార్టీకి.్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గ నుంచి గుణ్ణం స్నేహలత అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. స్నేహలతను ఐదు సంవత్సరాల నుండి పార్టీలో పనిచేస్తుందని, సమస్యల మీద పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. భారత రాజ్యాంగాన్ని అవలంబిస్తుందని గుణ్ణం స్నేహలతను గెలిపించాల్సిందిగా చెన్నకేశవులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రబధ రిపబ్లికం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అరాచకపాలన వద్దు -అభివృద్ధిపాలన ముద్దు

సంక్షేమానికి, ఆత్మకూరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని మాజీ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ప్రేర్కొన్నారు. ఆత్మకూరు మండలం నాగులపాడు ఏర్పాటు చేసిన తెలుగుదేశం ఎన్నికల ప్రచార బహిరంగసభలో రామనారాయణరెడ్డి ప్రసంగించారు. మండల తెలుగుదేశం ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కరరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో రామనారాయణరెడ్డి ప్రసంగించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, దుష్టపాలకులను సాగనంపేందుకు, ప్రజాస్వామ్యపరిరక్షణకు తెలుగుదేశం, బిజెపి, జనసేన ఐక్యకూటమిగా ఏర్పాడాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈపాలనలో తీవ్రంగా ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, రాజ్యాంగం అపహాస్యం అయిందని, అభివృద్ధి శూన్యమని, అనేక సంక్షేమపథకాలు రద్దుచేశారని, మాఫీయాలు రాజ్యమేలుతున్నాయని, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు, ఇంటిపన్ను తీవ్రంగా పెంచారని, చెత్తపన్ను కూడా వేశారని, నిత్యావసరసరుకుల ధరలు ఆకాశాన్నంటాయని,పజాస్వామ్యపరిరక్షణ జరగాలంటే అందరూ యోచించిన కూటమి అభ్యర్థులను ఆదరించి ఆశీర్వదించి విజయం చేకూర్చాలని ఆనం కోరారు. ప్రస్థుతం వైసిపి ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీచేసేవారు వివిద అవినీతి ఆరోపణలతో కేసుల్లో నిందితులని, అలాంటి వారిని ప్రజాప్రతినిధులుగా చట్టసభలకు పంపుతారా అని ఆయన ప్రశ్నించారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గంలో తాను ప్రజల అవసరాలను బట్టి విద్య,వైద్యం, పాలన, సాగు,తాగునీరు, రవాణా తదితరాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధిని పరుగులు తీయించానని, అతిపెద్ద హాస్పిటల్, అనేక విద్యా, సాంకేతిక, గురుకుల విద్యాసంస్థలు, రెవిన్యూడివిజన్, మున్సిపాలిటీ, భారీ వంతెనలు, భవనాలు, తాగు,సాగునీటి ప్రాజెక్టులు,పథకాలు, పంపింగ్స్కీమ్‌లుతదితరాలన్నీ సాధించానని, ఇంకా ఉన్న అవసరాలను గుర్తించానని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్నింటిని సాధిస్తానని, పెండింగ్‌లో ఉన్న నడికుడిరైలుమార్గం, సోమశిల జలాశయమరమ్మత్తులు, సోమశిల హైలెవల్‌కెనాల్ పూర్తిచేయడం తదితరాలను తప్పక సాధిస్తానని, ఈరాష్ట్రంలో మళ్ళీ రాజ్యాంగం అమలుజరగాలన్నా, మాఫియాలు,దోపిడీలను నిరోధించాలన్నా, ప్రజాస్వామ్యం పరిరక్షించాలన్నా, దుర్మార్గపు పాలనను అంతమొందించి కూటమి ప్రభుత్వం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు.

### పార్టీలో ప్రముఖుల చేరిక

ఈసభలో ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో నాగులపాడు, ఆరవేడు గ్రామాలకు చెందిన ప్రముఖులు తెలుగుదేశంలో చేరారు. నాగులపాడుకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ సోమవరపు సురేంద్రరెడ్డి తమ అనుచరులతో పార్టీలో చేరగా వారందరికీ రామనారాయణరెడ్డి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆరవేడుకు చెందిన పలువురు నాయకులు, యువకులు కూడా పార్టీలో చేరగా అందరికీ రామనారాయణరెడ్డి పార్టీ కండువాలు వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈసమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి,గ్రామప్రముఖుడు సోమవరపు యానాదిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, మండల ,పట్టణ టిడిపి అధ్యక్షులు సుంకరపెంచలచౌదరి, తుమ్మల చంద్రారెడ్డి, మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి,కౌన్సిలర్‌లు సూరా భాస్కరరెడ్డి,గంధళ్ళ వేణు, కొప్పోలు రమాదేవి, జిల్లా తెలుగుయువత నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, తెలుగుదేశం నాయకులు చల్లా రవికుమార్‌రెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి,చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, వీరపురెడ్డి సుదర్శనరెడ్డి, రామిరెడ్డి మోహన్‌రెడ్డి,వల్లూరు వెంకటరమణారెడ్డి, యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, నలిశెట్టి శ్రీనయ్య, అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, బషీర్, షబ్బీర్, ఖాజామస్తాన్, బిజెపి నియోజకవర్గ కోకన్వీనర్ ఉప్పులూరు నరశింహులునాయుడు, ఇంకా పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికసంఖ్యలో పంచాయతీ పరిధిలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాహన తనిఖీలు నిర్వహించిన ఆర్.ఓ. వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్)** సార్వత్రిక ఎన్నికల విధుల్లో భాగంగా నెల్లూరు సిటీ నియోజకవర్గం 117 రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., చెక్ పోస్టు నిర్వహణ బాధ్యతలలో భాగంగా వాహన తనిఖీలను నిర్వహించారు. స్థానిక చిల్డ్రెన్స్ పార్కు రోడ్డు నేషనల్ హైవే మార్గంలో నుంచి నగరంలోకి వస్తున్న ప్రయాణికుల వాహనాలను, వారి బ్యాగులను ఆర్.ఓ సోమవారం తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన జనసేన నేతలు

## -మలిరెడ్డి కోటారెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో చేరిక



**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో 38వ డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ ఎస్ సునీల్ కుమార్ ఆ పార్టీకి రాజీనామా చేయగా 41వ డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ గంపల నాగరాజు ఆ పార్టీకి రాజీనామా చేశారు. వారితోపాటుగా దొడ్డవరం రంజిత్, పెనగలూరు సుబీర్, డి వినయ్, నవీన్, వంశీ తదితర జనసేన పార్టీ నాయకులతో పాటు 50 మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మల్లెం సుధీర్ కుమార్ రెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ యాదవ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, క్లస్టర్ 1అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, అల్లాడి వినోద్ రెడ్డి, పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఆనం కు ఓటెయ్యండి మెజారిటీతో గెలిపించండి-టిడిపి అధ్యక్షురాలు సునీత



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** ఆత్మకూరు నియోజకవర్గం లో అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి ఆనం అని రాబోవు ఎన్నికల్లో అఖండ మెజారిటీతో ఆయనను గెలిపించాలని మండల టిడిపి అధ్యక్షురాలు మునగపాటి సునీత ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం అనంతసాగరం మండలం బొమ్మ వరం గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.తీవ్ర ఎండలోను తన అనుచర గణంతో గడపగడపకు వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను అందజేశారు. రాష్ట్రంలోనూ నియోజకవర్గంలోనూ ప్రజా భవిష్యత్తు బాగుండాలంటే మరల టిడిపిని గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మునగపాటి సుబ్బరాజు, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు గూడూరు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ఎం. నరసింహారెడ్డి, కే. శ్రీనివాసులు రెడ్డి, కే. పెంచల్ రెడ్డి, ఉల్లి రాంబాబు, పి నవీన్, చిట్టి బాబు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# సంగం లో టీడీపీ ఎన్నికల ప్రచారం ప్రారంభించిన ఆనం రంగమయూర్ రెడ్డి



**సంగం (మేజర్ న్యూస్)** టీడీపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని ఆనం రంగమయూర్ రెడ్డి ప్రజలకి విజ్ఞప్తి చేశారు. సోమవారం సంగం విచ్చేసిన టిడిపి నేత ఆనం రంగమయూర్ రెడ్డి ముందుగా ఆంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు అనంతరం స్థానిక నేతలతో కలిసి సంగం లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకురు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు టిడిపి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని ఇంటింటా ప్రచారంలో ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా రోజురోజుకు ఆనం రామనారాయణ రెడ్డి పై ప్రజాదరణ పెరుగుతుందని వారి ఆదరణ చూసిన తర్వాత రామనారాయణ రెడ్డి గెలుపు తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఇంతగా ఆదరిస్తున్నారంటే అందుకు కారణం గతంలో ఎమ్మెల్యేగా మంత్రిగా ఆత్మకూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. ప్రజలు టీడీపీ ని గెలిపించుకునేందుకు ఎన్నికల పోలింగ్ కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు భారీ మెజార్టీతో రామనారాయణరెడ్డి నుండి గెలిపించుకునేందుకు ఆత్మకూరు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎవరు టూరిస్ట్ లో ప్రజలకే తెలుసునని ఆత్మకూరు ఎమ్మెల్యే ఒక టూరిస్ట్ అని నిరంతరం ఇతర రాష్ట్రాల్లో కాంట్రాక్ట్ పనుల కోసం తిరుగుతుండేది ఆయనేనని, ఆయనే ఒక టూరిస్ట్ అని అన్నారు. రాపూరు, నెల్లూరు, ఆత్మకూరు లలో ఆనం రామనారాయణ రెడ్డి పోటీ చేయడంపై ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి ఆయన్ని టూరిస్ట్ అనడం విడ్డురం గా ఉందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం ఆనం రామనారాయణరెడ్డి ఎమ్మెల్యేగా మంత్రిగా అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లారన్నారు అది గుర్తుంచుకున్న ప్రజలు తమపై ఎనలేని అభిమానం చూపుతున్నారని ఆ అభిమానమే టీడీపీ అభ్యర్థి విజయానికి బాటలు వేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు జి శ్రీనివాస్ యాదవ్, బాణ శ్రీనివాసులు రెడ్డి, కోటు కరుణాకర్ రెడ్డి, కే రవీందర్ రెడ్డి, కెవి శేషయ్య, కె వెంకటేశ్వర్లు యాదవ్, గంగిశెట్టి సత్యనారాయణ, ఎస్కే బాబు, కే శ్రీనివాస్ చౌదరి, ఎన్ శ్రీనివాస నాయుడు, కంచర్ల సుధాకర్ నాయుడు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు .

**విక్రమ్ అన్న గెలుపు ద్వారా జగనన్నను ఆశీర్వదిద్దాం.**

**టికెపాడులో ఇంటింటా ప్రచారంలో విశేష స్పందన.**

**మేము సైతం విక్రమ్ అన్న గెలుపుకు సిద్ధమంటున్న గ్రామస్తులు.**



**చేజర్ల, మేజర్ న్యూస్:** కులం, మతం, పార్టీ తో సంబంధం లేకుండా జగనన్న ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తూమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం చేజర్ల మండలం, తూర్పు ఖమ్మంపాడు గ్రామంలో వైఎస్ఆర్సిపి ఆత్మకూరు నియోజకవర్గం అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి వేణుంభాక విజయ సాయి రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ స్థానిక గ్రామ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారానికి ముఖ్య అతిథులుగా విజయభాస్కర్ రెడ్డితో పాటు చేజర్ల మండల వైఎస్సార్సీపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ పేదల కొరకు మరల ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతి లభిదారుడు జగనన్న కు స్టార్ క్యాంపెయిన్గా నిలవాలని పిలుపునిచ్చారు. ఆత్మకూర్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్న యువ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుని అదే క్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిగా చేసుకుందామని ప్రచారంలో విజయ్ భాస్కర్ రెడ్డి ఓటర్లను కోరారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా తూర్పు ఖమ్మంపాడు లో ప్రజల నుండి విశేష స్పందన కనపడింది. పెత్తందారులు ఒక వైపు ఉన్న గ్రామంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ లందరూ విక్రమ్ అన్నకు తోడుగా జగనన్నకు జై కొడుతున్నారు. మేము సైతం విక్రమ్ అన్న గెలుపులో భాగస్వామ్యం అవుతామని తద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకుంటామని తూర్పు ఖమ్మంపాడు గ్రామస్తులు మే 13 కు మేం సిద్ధమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ పూనూరు గంగాధర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ ఆత్మకూరు మార్కెటింగ్ వైస్ చైర్మన్ గోతం వెంకటసుబ్బయ్య, యమదల సర్పంచ్ నోటి సుందర రామిరెడ్డి, బోడిపాడు మాజీ సర్పంచ్ బోయిళ్ళ మాలకొండా రెడ్డి, వావిలేరు మాజీ సర్పంచ్ మధమంచి వెంకట రత్నం నాయుడు, మండల యూత్ వింగ్ కాకుమూరు వెంకట రెడ్డి, రామసుబ్బారెడ్డి, దామోదర్ రెడ్డి, పుల్లయ్య యాదవ్, ఇనకల్ల భాస్కర్ రెడ్డి, గణేష్ , గ్రామ నాయుకులు కిషోర్, క్రిష్ణవేణి, శ్రీకాంత్, శివ, పెంచల నర్సయ్య, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# ఆమాని చిరువెళ్లలో వైసిపి ముమ్మర ప్రచారం



**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం ఆమని చిరువెళ్లలో సోమవారం వైసీపీ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డిని మరల అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వృద్ధులకు ఇంటి వద్దకే పెన్షన్లు రావాలన్న, ప్రజా సంక్షేమ పథకాలు మరల పునరావృతం కావాలంటే వైసిపి పార్టీని గెలిపించాలని సచివాలయాల కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నూకల లక్ష్మమ్మ, బట్రెడ్డి నాగేంద్ర రెడ్డి, ఇరగన బోయిన సుబ్బారావు, షేక్ వలి సాహెబ్, శ్రీరాములు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## తెలుగుదేశంలో చేరిన ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ "గోపారం"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ వైసిపిని వీడి తెలుగుదేశం తీర్ధం స్వీకరించారు. మాజీ మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో వెంకటరమణమ్మ టిడిపిలో చేరారు. ఆమెకు పార్టీకండువా వేసిన ఆనం టిడిపిలోకి స్వాగతించారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో, మున్సిపాలిటీలో వలసలపర్వం కొనసాగుతోంది. మండలాధ్యక్షుడు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, గ్రామ,మండల స్థాయి నాయకులు వైసిపి వీడి తెలుగుదేశంలో చేరుతూనే ఉన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీలో గతంలోనే వైసిపి కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, గంధళ్ళ వేణులో టిడిపి పక్షాన చేరి ఉండగా ఇటీవలనే వైసిపికిచెందిన మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్ కొప్పోలు రమాదేవిలు తెలుగుదేశంలో చేరారు. తాజాగా చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ కూడా టిడిపిలో చేరారు. ఈపరిణామాలు వైసిపికి గట్టి షాక్‌గా అందరూ భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పులిమి శైలజారెడ్డి, దావా పెంచలరావు, కేతా వేణుగోపాల్‌రెడ్డి,తుమ్మల చంద్రారెడ్డి, కేతా విజయభాస్కరరెడ్డి, సుంకర పెంచలచౌదరి, షేక్ సర్దార్, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు,గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, వీరపురెడ్డి సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపికి మద్ధతుగా 29మంది వాలెంటీర్లు రాజీనామా



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో సోమవారం 29మంది వాలెంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామాలు చేశారు. వైసిపికి మద్ధతుగానే వారు రాజీనామాలు చేశారు. గత వారం నలుగురు వాలెంటీర్లు రాజీనామాలు చేశారని, తాజాగా 29మంది రాజీనామా చేశారని కమీషనర్ షేక్ ఫజులుల్లా పేర్కొన్నారు. మొత్తం మున్సిపల్ పరిధిలో 161మంది వాలెంటీర్లు కాగా అందులో ఇప్పటివరకు మొత్తం 33మంది వాలెంటీర్లు రాజీనామా చేశారు. ఇంకా పలువురు రాజీనామా యోచనలో ఉన్నారని తెలుస్తోంది. కాగా రాజీనామా చేసిన 33మందిలో ఒక వాలెంటీర్ మాత్రం రాజీనామా అనంతరం తెలుగుదేశంలో చేరారు.

## ' ఆనం", "వేమిరెడ్డి"లకు విజయం చేకూర్చాలి -"సూరా"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, సామాజికసేవాప్రదాత, టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు అందరూ సైకిల్‌గుర్తుపై ఓట్లేసి విజయం చేకూర్చాలని, మరింత అభివృద్ధి, మరింతగా సేవలు పొందాలని మున్సిపల్ కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి ప్రజలను కోరారు. ఆయన సోమవారం తన అనుచర నాయకులు, కార్యకర్తలతో పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికెళ్ళి తెలుగుదేశం అభ్యర్థుల కరపత్రాలను అందజేశారు. ఆనం రామనారాయణరెడ్డి గతంలో చేసన అభివృద్ధి, వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి చేసిన సేవా కార్యక్రమాలు గురించి ఆయన వివరించారు. ప్రస్థుతం రాష్ట్రంలో దుర్మార్గపుపాలన సాగుతుందని, అభివృద్ధి శూన్యమని, మాఫియాలు రాజ్యమేలుతున్నాయని, ఆత్మకూరు పట్టణంలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని ఆయన పేర్కొంటూ తెలుగుదేశం అభ్యర్థులను ఆదరించి, ఆశీర్వదించి వారికి ఓట్లేసి విజయం చేకూర్చాలని సూరా భాస్కరరెడ్డి కోరారు.

# ఉదయగిరి నియోజకవర్గం

# హోరెత్తిన మేకపాటి ప్రచారం



**ఉదయగిరి మేజర్ న్యూస్.** నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో మేకపాటి అభినవ్ రెడ్డి, మేకపాటి నిహారిక మేకపాటి ఐరాచేపట్టిన ప్రచార పర్వం సోమవారం ఉదయగిరిలో హోరెత్తింది. ముందుగా ఉదయగిరిలోనే సెంటినరీ బాప్టిస్ట్ చర్చి నందు ప్రార్థనలు జరిపారు. తర్వాత ఉదయగిరిలోకి అడుగుపెట్టె క్రమంలో బాణా సంచా తో స్వాగతం పలికారు.బస్టాండు సెంటర్ నందు ఉన్న అబ్దుల్ ఖాదర్ ఖాన్ సాహెబ్ దర్గాలో దువా చేశారు. అనంతరంశివాలయానికి వెళ్లిప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఉదయగిరి లోని ఇందిరా నగర్,అరుంధతి కాలనీ ప్రచారం ప్రారంభించి కాలనీ లోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రతి ఒక్కరిని పలుకరిస్తూ తమదైన శైలిలో ప్రచారం చేస్తూ దూసుకు వెళ్లారు. నేరుగా ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను వింటూ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి అయిన తన తండ్రి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలంటూ అభ్యర్థించారు. అలాగే ఉదయగిరి నియోజకవర్గ రూపురేఖలు మారాలంటే పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. అభినవ్ రెడ్డి తో పాటు నిహారిక ప్రచార పర్వంలో ముందుకు రావడంతో వందల సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల కన్వీనర్ గానుగపెంటపల్లి ఓబుల్ రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, వీరశేఖర్ రెడ్డి కొండ్రెడ్డి భాస్కర్ రెడ్డి ముత్తుజ హుస్సేన్ గొల్లపల్లి తిరుపతి శ్రీనివాసులు అశోక్ కుమార్ సామ్రాట్ ఉప్పటూ రు శ్రీనివాసులు గడ్డం హజరత్ వీరితోపాటు ఉదయగిరి మండలంలోని వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇది రీల్ కాదు రియల్

## ఇదే కదా నిజమైన సేవ మూగజీవులకు నీటి సాయం చేసిన వ్యక్తి



**వింజమూరు మేజర్ న్యూస్**మనిషి ఆశాజీవి తను బ్రతికున్నంత కాలం పొగడ్త జీవితాలకలవాటయిపోయాడు అందులో భాగమే దాన, గుణ, స్నేహ స్వభావాలు.మనిషి తన లబ్ధికోసం ఎదుటి వాడి ఆకలి తీర్చినట్టు ట్రస్టులు ఏర్పాటుచేసి చివరకుతనఅనుకున్నగమ్యస్థానాన్ని చేదిస్తూ సెలబ్రిటీలు గా మారుతున్న రోజులు ఇవి.దీని వెనకాల పెద్ద కథే ఉంటుంది అది మనకు అవసరం లేదుకానీ వీటన్నిటికీ విరుద్ధంగా ఇక్కడ ఓ వ్యక్తి వేరే మార్గంలో నడుస్తున్నాడు. బహుశా ఇతనికి బ్రతకడం చేతకాదేమో!!అందుకే మనుషులకు సాయం చేసి పొగిడించుకోకుండా జంతువులకు పక్షులకు సాయం చేస్తున్నాడు.ఇతగాడు గూర్చి తెలుసుకునే ముందు నాకో కవి మాటలు గుర్తుకొస్తున్నాయి. (మనిషితో మర్మాలు చెప్పి చెడిపోవచ్చు!! లిశాలచెట్లతో చెప్పు చెడిపోవు ఏ పొద్దు!!)లిఇలా మూగజీవాలు పక్షులు వేసవికాలంలో వాటి కష్టాలు చెట్లకు చెబుతుంటే బహుశా ఇతను విన్నాడేమో!ఈ వేసవికాలంలో మనిషితనకిష్టంవచ్చినపానీయాలతో దాహార్తి తీర్చుకుంటాడు. మరి పక్షులు జంతువుల మాటేమిటి?అందుకే ఇక్కడ సోముల శ్రీనివాస్ అనే వ్యక్తి అడవి మార్గం మధ్యలో మూగజీవాల దాహార్తి తీర్చడానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నారు.2 కిలోమీటర్ల నుండి నీరుని తీసుకువెళ్లి అడవులలో ఉన్న పక్షుల దాహం తీర్చుతున్నాడు. సకాలంలో వర్షాలు పడక భూష్ణోగ్రత పెరిగి అనేక జాతులు జీవరాసులు కనుమరుగైపోతున్నాయి.

అందుకు కారణం మానవుల టెక్నాలజీ ఓ వంతైతే సకాలంలో వర్షాలు పడకపోవడం మరొక కారణం. అందుకే పక్షుల వ్యధ ఆలకించి తను ఏమాత్రం ఆలోచించకుండా తన వంతు ప్రయత్నం చేస్తున్నాడు. ఇప్పుడు అదే నెటిజన్ల హృదయాలను కదిలించేలా చేసింది.అయితే ఇటువంటి వ్యక్తిని మనము అభినందించేద్దామా! అయితే రండి ఉదయగిరి లోనే వింజమూరు మండలం ఊటుకూరు గ్రామంలో ఈ వ్యక్తి నివాసం ఉంటున్నారు.అలా అని తన ధనవంతుడు కాదండోయ్ఆకలి బాధ తెలిసిన ఓ సామాన్యుడు.నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి. వన్యప్రాణ జీవులను కాపాడే ప్రయత్నంలో తను భాగస్వామి అయినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందంటూ సోము శ్రీనివాసులు తెలియజేశారు. అడవులను సంరక్షిద్దాం,అంతరించిపోతున్న జీవరాశులను కాపాడుకుందాం.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన నివారణ చర్యలు



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు అగ్నిమాపక కేంద్ర ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో అగ్ని ప్రమాదాలు నివారణ అంశాలను గూర్చి తెలియజేశారు వేసవిలో ఎక్కువగా అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయని వాటిపట్ల తగు జాగ్రత్తలు వహించి జరగకుండా చూసుకోవాలన్నారు ఏ ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలో అర్థమయ్యేలా వివరించారు అగ్ని ప్రమాదాల కరపత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఫైర్ అధికారి ఎం చంద్రమౌళి సిబ్బంది ఉన్నారు

## సంస్కరణల కలెక్టర్ కొప్పుల రాజు- డాక్టర్ మసలమణి



**వింజమూరు మేజర్ న్యూస్** సంస్కరణల సృష్టికర్త విశ్రాంత కలెక్టర్ కొప్పుల రాజని విశ్రాంతి డిఎంహెచ్వో డాక్టర్ మాశిలామణి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కేఎస్ రాజు మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మా శిలామణి కేఎస్ రాజుని ఆత్మీయంగా పలకరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నెల్లూరు కలెక్టర్ గా ఆయన చేసిన సేవలను కొనియాడారు. అక్షర దీపం, సారా ఉద్యమం పేదల ఆరోగ్యం కోసం పాటుబడిన కలెక్టర్గా ఇప్పటికీ పాత తరానికి గుర్తుందన్నారు. అటువంటివారు మా నివాసానికి రావటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి, మద్దూర్ రాజగోపాల్ రెడ్డి ఎం జగదీష్ రెడ్డి శ్రీనివాసరెడ్డి మాల కొండయ్య తదితరులు ఉన్నారు

## కేశవరంలో 11 మంది వాలంటీర్లు రాజీనామా



**జలదంకి, మేజర్ న్యూస్ :–**జలదంకి మండలం లోని కేశవరం గ్రామంలో ని 11 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి కె రాజేష్ కు సోమవారం అందజేశారు. ఆన్లైన్లో మీ పేరు తొలగించే వరకు 36గంటల పాటు రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్న రాదని వాలంటీర్లకు పంచాయతీ కార్యదర్శి రాజుసూచించారు.

## పేదల పక్షమే జగనన్న ప్రభుత్వం



**జలదంకి, మేజర్ న్యూస్ :–**అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం ద్వారా అర్హులైన ప్రతి పేదవారు వైఎస్ఆర్సిపి పై అత్యంత అభిమానం చుపుతున్నారని కన్వీనర్ మాలకొండా రెడ్డి అన్నారు.జలదంకి మండలం లోని బ్రాహ్మణక్రకా లో ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి రాజ్ గోపాల్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డి లకు మద్దతుగా సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ రాష్టంలో సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని అన్నారు. ప్రతి గ్రామం లో సచివాలయాలువాలంటీర్ వ్యవస్థ ద్వారా సంగీతం పథకాల లబ్ధిదారులు ఎల్ల వద్దకే చేరాయి అన్నారు. అందుకే చేయించారన్నారు. నియోజకవర్గంలో అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్న తను ఎమ్మెల్యేగా, ఎంపీగా విజయ సాయి రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్కా మదన్ మోహన్ రెడ్డి,సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డి, సూరే వెంకట శేషారెడ్డి, శ్రీధర్ రెడ్డి, చేజర్ల హరిబాబు,దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, బ్రాహ్మణక్రాక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగనన్న పై దాడి హేయమైన చర్య...

**ప్రజల్లో జగనన్న కి వస్తున్న ఆదరణ ఓర్వలేక చంద్రబాబు జగనన్న పై బౌతిక దాడులు చేయించడం సిగ్గు చేటు....**

**చంద్రబాబు వాళ్ళ బ్యాచ్ కి త్వరలోనే ప్రజలు తగిన బుద్ధి చెబుతారు...**

**వై సీ పి శ్రేణులు సంయమనం పాటించాలి..**

**జలదంకి మండలం వైసీపీ కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి..**



**జలదంకి, మేజర్ న్యూస్ :–**సీఎం జగన్ పై దాడి వార్త బాధ కలిగించింది. జగన్ కు రాష్ట్రంలో వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక టీడీపీ దాడులకు దిగుతోందని జలదంకి మండలం వైసీపీ కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి తెలిపారు. బ్రాహ్మణ కాక వైసిపి పార్టీ విలేకర్ల సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా పాలవల్లి మాలకొండ రెడ్డి మాట్లాడుతూ బస్సు యాత్రకు అడుగడుగునా ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతోందన్నారు. టీడీపీ నేతలకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది అక్కడక్కడా దాడులకు పాల్పడి అల్లర్లు సృష్టించాలని పథకాలు రచిస్తున్నారని తెలిపారు. ఇటీవల ఒంగోలులో గొడవకు దిగారు. ఇప్పుడు ఏకంగా సీఎం పైనే దాడికి దిగి వారి నైజం బయటపెట్టుకున్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఎన్నికల్లో ఓటు అనే అస్త్రం ఉపయోగించి టీడీపీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఇలాంటి దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని జలదంకి మండలం వైసీపీ కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి తెలిపారు. అనంతరం కొవ్వొత్తుల తో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్కా మదన్ మోహన్ రెడ్డి, వంటేరు రాంచంద్రారెడ్డి, సూరే వెంకట శేషారెడ్డి, శ్రీధర్ రెడ్డి, దేవరపల్లి మధు రెడ్డి, చేజర్ల హరిబాబు,వేలమూరి చైతన్య, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.ర్యక్రమాల్లో పాల్గొన్న రాదని వాలంటీర్లకు పంచాయతీ కార్యదర్శి రాజుసూచించారు.

## వ్యాపారస్తులకు మత్స్యకారులకు రగడ స్థానికేతలపై ఆగ్రహం

**అనంతసాగరం ( మేజర్ న్యూస్)** సోమశిల గ్రామానికి చెందిన మత్స్యకారులకు స్థానిక జాలర్లకు మధ్య సోమవారం రగడ చోటు చేసుకుంది.లైసెన్సులు లేకుండా జలాశయంలోతట్టున నిషేధిత అలివి వల సాగిస్తూ తమ పోట్ట కొడుతున్నారని వారిని పంపించి వేయాలంటూ స్థానిక మత్స్యకారులకు వ్యాపారస్తులకు గత నాలుగు రోజులుగా వాగ్వాదాలు జరుగుతున్నాయి. సోమవారం ఈ పరిస్థితి తారాస్థాయికి చేరుకోవడంతో స్థానికులు ఆ శాఖ అధికారినికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై జలాశయం వద్దకు వెళ్లిన విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ అధికారిని గోపీచందన ఎవరికి లైసెన్సులు ఉన్నాయో చూపించాలని కోరారు. అయితే తాము స్థానికేతర వేటగాళ్ల పై ఫిర్యాదు చేస్తే తమను లైసెన్సులు చూపించాలంటూ ఆమె అనడంపై గ్రామ మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 40 మంది పైగా స్థానికేతర వేటగాళ్లు ఉన్నారని సమగ్ర పరిశీలన చేయాలని లేకుంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని గ్రామ జాలర్లు అంటున్నారు.

# ఎన్ని కూటములు వచ్చినా మళ్ళీ జగనే సీయం

### ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ని పార్టీలు జతకట్టి వచ్చినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని, మళ్లీ ప్రజలందరూ కోరుకుంటున్నట్లుగా సంక్షేమ పాలన కొనసాగుతుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం ఏఎస్ పేట మండలం చిరమన, మదారాబాద్, మామిడిచెట్లపల్లిలో ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రచారరథంపై నుండి ప్రజలతో మాట్లాడిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి చిరమన సచివాలయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూ.13.78 కోట్లు అందచేయడం జరిగిందని వివరించారు. ఈ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 7 అభివృద్ధి పనుల కోసం రూ.22.5 లక్షలు అందచేశామని తెలిపారు 374 మంది రైతులకు సంబంధంచిన సుమారు 1300 ఎకరాల్లో భూముల సమస్యలను పరిష్కరించడం జరిగిందని వివరించారు. జగనన్న లే అవుట్ ద్వారా 117, స్వంత స్థలం కలిగిన వారికి 14 మందికి గృహ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయించడం జరిగిందని, ఈ పంచాయతీ పరిధిలో రెండు దేవాలయాల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. వైఎస్సార్ జలకళ ద్వారా అత్యధికంగా 46 బోర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతఐదు సంవత్సరాల్లో గ్రామాలకు అందచేసిన సంక్షేమంతో పాటు రానున్న రోజుల్లో చేయబోయే అభివృద్ధిని సైతం వివరిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామంలో వాటర్ స్టోరేజ్ నిర్మాణం, రామాలయ నిర్మాణంతో పాటు రూ.2.50 కోట్ల వ్యయంతో బీటి రోడ్ల నిర్మాణాలు, సైడ్



కాలువలు, గ్రావెల్ రోడ్డు నిర్మాణాలను పూర్తి చేస్తామని వివరించారు.

**ఎమ్మెల్యే మేకపాటికి బ్రహ్మరథం**

ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డికి చిరమనలో వైఎస్సార్సీపీ నాయకులు, బ్రహ్మరథం పట్టారు. చిరమనలో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రధార రథంపై ఉన్న ఎమ్మెల్యే మేకపాటికి గజపూలమాలతో సత్కరించి తమ గ్రామంలోకి ఆహ్వానం పలికారునియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని, ఆయన సారధ్యంలో ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలోకి వస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పార్లమెంట్ అభ్యర్థి వి విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిలను అత్యధిక మెజారిటితో గెలిపించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ జే సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డిమండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష మండల వైఎస్సార్ సిపి నాయకులు గూడా భాస్కర్ రెడ్డి కాటూరు జనార్దన్ రెడ్డి కల్లూరు ప్రభాకర్ రెడ్డి సూర శ్రీనివాసులు రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నాకోసం 28 రోజులు కష్టం చేయండి. వచ్చే ఐదేళ్లు మీ కోసం కష్టం చేస్తా

### - మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఇలానే ఉండాలి

### - రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు (మేజర్ న్యూస్)**రానున్న 28వ రోజులు అత్యంత కీలకమని తన కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేస్తే వచ్చే ఐదేళ్లు మీకోసం తాను మరింత కష్టపడి పని చేస్తానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కలివెళపాలెం, పెనుబర్తి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గరనుంచి మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గా నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నానని నేను 24 %ఇ% 7 ప్రజలమధ్యనే నెల్లూరు రూరల్ లో అందుబాటులో ఉంటామన్నారు. మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే ప్రపంచ నగరాలతో పోటీపడేవిధంగా అద్భుత రాజదాని కావాలంటే మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు



పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తోపాటు తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు

## ఇంటర్ పరీక్షల్లో మున్సిపల్ కళాశాల

## విద్యార్థుల ఘనమైన ఉత్తీర్ణత

### ప్రోత్సాహకాలతో అభినందించిన కమిషనర్ వికాస్ మర్మత్, ఐ. ఏ.యస్.,



**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్ )**నెల్లూరులోని వి.ఆర్ కళాశాల ప్రాంగణంలోని మున్సిపల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో 93 మందికి 63 పాసై 70% ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వారిలో %ం౧% మదిహ, బైపీసీ విభాగంలో 1000 మార్కులు గాను 970 మార్కులు సాధించింది. దీక్షిత 954, మిస్బా అతహర్ 924 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో ఉస్మా తబ్బసం 956, హిబ్బా మాహిన్ 951 మార్కు సాధించారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో సుహార్తి 470 మార్కులు గాను 458, హేమంత్ 448 435, షమ్మా తమీమ్ 423, సుమయ 417 మార్కులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సోమవారం కమిషనర్ ఛాంబర్ లో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న జూనియర్ కళాశాలలో ఎటువంటి ఇతర ఫీజులు ఉండవని తెలిపారు. సాధారణమైన విద్యార్థినీ విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినందుకు కళాశాల సిబ్బందిని కమిషనర్ అభినందించారు. తల్లిదండ్రులు మున్సిపల్ జూనియర్ కాలేజీలో తమ పిల్లలను చేర్పించి వారి భవిష్యత్తుకు మంచి పునాది వేయవలసిందిగా ఆకాంక్షించారు. కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజేంద్రప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ శివరాం ప్రసాద్ లు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, వాళ్ల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## డంపింగ్ , అధిక నిల్వలపై ముమ్మరం చేయండి

### - ఎస్ఈబి జాయింట్ కమిషనర్ అరుణ రావు



**నెల్లూరు క్రైమ్ (మేజర్ న్యూస్)**మద్యం అధిక డంపింగ్ , నిల్వల పై దాడులు నిర్వహించి సీజ్ చేయాలని ఎస్ ఈ బి జాయింట్ కమిషనర్ బి అరుణ రావు ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్ఈబి అధికారులతో ఎన్నికలపై జాయింట్ కమీషనర్ సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. డిపిఎల్ కి సంబంధించిన కేసులలో ముద్దాయిని విచారించి, సంబంధించిన జిఆర్ఓ నుండి అధికంగా మద్యంను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఎఫ్ జె వాష్ కేసులు రాయనప్పుడు, పంచనామా నిర్వహించి, సంబంధిత వ్యక్తులను అ కేసులలో ఇన్వాల్వ్ చేయాలన్నారు.మండల, గ్రామ పరిధిలోని ప్రజలతో, ఎలక్షన్ సంబంధిత అధికారులతో, ఎక్సైజ్, పోలీస్, రెవెన్యూ సంబంధిత విభాగలతో సమన్వయపరచుకొని, మద్యం రహిత ఎన్నికలు జరుగుటకు తమ వంతు కృషి చేయాలన్నారు. ఎన్ బి డబ్ల్యూ పెండింగ్ లో ఉన్న ముద్దాయిని వెంటనే కోర్ట్ నందు హాజరుపరచాలన్నారు. జిల్లా పరిధిలో చెక్ పోస్ట్ నందు విధులు నిర్వహిస్తూనే ప్రతిరోజు రూట్ వాచ్ లు నిర్వహించాలన్నారు. 2014 , 2019 ఎన్నికలలో నేరాలకు పాల్పడిన ప్రాంతములు , ముద్దాయిలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.నెల్లూరు వన్ టౌన్ ఎస్ ఈ బి స్టేషన్ , మనుబోలు చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ఏ ఈ ఎస్ జి నరసింహారావు, కె.హేమంత నాగరాజు, అడిషనల్ ఎస్పీ సిహెచ్. సౌజన్య, అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కావలి నియోజకవర్గం

## అంబేద్కర్ నగర్ లో వైసీపీ ఖాళీ.





**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం కోవూరుపల్లి పంచాయతీ అంబేద్కర్ నగర్ గ్రామం మొత్తం వైసీపీ పార్టీ ను వీడి టీడీపీ పార్టీ లోకి భారీ చేరికలు. సోమవారం అంబేద్కర్ నగర్ లో బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన నిండిగుంట ప్రభాకర్, అమ్ముల సాల్మాన్ ఆధ్వర్యంలో నిర్వాహంచిన కార్యక్రమంలో గ్రామంలోని వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. గ్రామం మొత్తం తెలుగుదేశం పార్టీలో చేరడం మండలంలో ఇది రెండవది కావడం విశేషం. రాష్ట్రం మరియు నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే టిడిపి పార్టీతోనే సాధ్యమని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే సత్తా కావ్య కృష్ణారెడ్డి కే ఉందని టిడిపి పార్టీ పై నమ్మకం తో తాము పార్టిలో చేరినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎల్. సుధీర్, రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, మండల ఎన్నికల పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్ రెడ్డి, జనసేన నాయకుడు సిద్దు, బత్తిన ఆనందం, నిడిగుంట శీనయ్య, విడవలూరి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పుటూరులో ఆదాల విస్తృత ప్రచారం

### ... స్థానిక గ్రామస్తుల అపూర్వ స్వాగతం



**నెల్లూరు రూరల్, ( మేజర్ న్యూస్)**నెల్లూరు రూరల్ మండలం ఉప్పుటూరు గ్రామంలో నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఓపెన్ టాప్ జీపు పైనుండి గ్రామస్తులకు రెండు చేతులు జోడించి అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ఉప్పుటూరు గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నుండి పోటీ చేస్తున్న తనను ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, రాష్ట్ర సేవ దళ్ అధ్యక్షులు మల్లెం సుధీర్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, పార్టీ పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ చేరెడ్డి ప్రభాకర్ రెడ్డి, , సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, క్లస్టర్ అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, పార్టీ నాయకులు కొండేటి శివారెడ్డి, పార్టీ పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి పాల్గొన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## సేవ చేసే వాలంటీర్లపై రాజకీయ కక్షలు ఎందుకు.

## రాజీనామాలు చేసిన పంటపాలెం గ్రామవాలంటీర్లు.



**ముత్తుకూరు ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్)** సేవ చేసే గ్రామ వాలంటీర్లు వ్యవస్థ పై రాజకీయ కక్షలు ఎందుకంటే పంటపాలెం గ్రామపంచాయతీ గ్రామ వాలంటీర్లు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో సోమవారం పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న 15 మంది గ్రామ వాలంటీర్లు రాజీనామాలు చేయడం జరిగింది. రాజీనామా లేఖలను స్వహస్తాలతో మండల ప్రజా పరిషత్ ఉన్నతాధికారులకు ఇచ్చారు. కొన్ని కారణాలవల్ల రాజీనామాలు చేస్తున్నామని అంగీకరించాలని కోరారు. ఈ సందర్భంగా రాజీనామాలు సాయంత్రం గ్రామ వాలంటీర్లు మీడియాతో మాట్లాడారు. వైయస్ జగన్ ప్రభుత్వానికి అండగా నిలవాలని రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డి గెలుగు కోసం పని చేస్తామన్నారు. వాలంటీర్ల కోసం ప్రభుత్వం ఎంతో చేసిందని తాము కూడా ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

## రెండవ విడత ఎన్నికల శిక్షణ తరగతులు పూర్తి

## -రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,



**నెల్లూరు కార్పొరేషన్( మేజర్ న్యూస్)**ఎన్నికల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని , వివిధ అంశాలపై విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని నెల్లూరు సిటీ అసెంబ్లీ 117 నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి / కమిషనర్ వికాస్ మర్మత్, ఐ,ఏ,యస్., సూచించారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, సెక్టర్ అధికారులకు స్థానిక డి.కె. మహిళా కళాశాలలో రెండవ విడత ఎన్నికల శిక్షణలో బాగంగా సోమవారం శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఓ. మాట్లాడుతూ చీఫ్ ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు శిక్షణ తరగతులను నిర్వహించి పి.ఓ, ఏ.పి.ఓ. ల విధి విధానాల గురంచి క్షుణ్ణంగా వివరిస్తామని, శిక్షణలో అన్ని అంశాలపట్ల ఉత్తమ తర్ఫీదును ఇచ్చి సందేహాలకు తావులేకుండా వివరించాలని మాస్టర్ ట్రైనర్స్ కు సూచించారు. శిక్షణలో ట్రయల్ పోలింగ్ నిర్వహించి, ఎన్నికల్లో చేయాల్సిన అన్ని విధులనూ చేయిస్తూ అవగాహన కల్పించారు. శిక్షణలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో మెటీరియల్ పరిశీలించుకోవడం, మెటీరియల్ స్వాధీనం పొందాక పోలింగ్ కేంద్రాలకు తరలించడం, మార్క్ పోల్ విధానం, ఈ.వి.ఎమ్ ల సీలింగ్ విధానం, ప్రతికూల పరిస్థితుల్లో ఈ.వి.ఎమ్ ల రీ ప్లేస్ మెంట్, వి.వి ప్యాట్ల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో డిస్ప్లే బోర్డులు, హౌస్ ఆఫ్ పార్లమెంట్, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణలో పొందిన పరిజ్ఞానాన్ని పరిశీలించేందుకు ఎన్నికల అధికారులకు నమూనా పరీక్షను నిర్వహించారు. ఈ శిక్షణలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, టి.పి.ఆర్.ఓ. ప్రసాద్, మేనేజర్ ఇనాయతుల్లా, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదల నివారణకు పోర్టులో ప్రత్యేక చర్యలు.

## సిఈ ఓ - జి జె రావు.



**ముత్తుకూరు ఏప్రిల్ 15( మేజర్ న్యూస్)** అగ్ని ప్రమాదాల నివారణకు అదాని కృష్ణపట్నం పోర్టు లో ప్రత్యేక విభాగం నిరంతరం కృషి చేస్తూ ఉంటుందని అదాని కృష్ణపట్నం పోర్టు సి ఈ ఓ జి జె రావు పేర్కొన్నారు. సోమవారం పోర్టు లో నిర్వహించిన జాతీయ అగ్ని మాపక దినోత్సవ కార్యకామానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1944 ముంబైలో డక్ షిప్ యార్డ్ లో ప్రమాదం లోఅగ్నిమాపక సిబ్బంది అమరవీరుల స్మారకార్థం దేశంలోని అగ్నిమాపక సేవా సంస్థలు ఈ రోజును "ఫైర్ సర్వీస్ డే"గా పాటిస్తారన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక సిబ్బందికి ఆయన నివాళులర్పించారు. ఇన్నోవేషన టెక్నాలజీలో ఫైర్ఇన్వెస్ట్‌లో శిక్షణ కసరత్తులను అమలు చేయాలన్నారు. భారతదేశం లో అగ్నిమాపకయొక్క వార్షిక డేటా ప్రకారం, 2023లో అగ్ని ప్రమాదాలలో 689 గాయాలు, 59 మరణాలు నమోదయ్యాయని ఆయన వివరించారు. పోర్టులో ఫైర్ సేఫ్టీ పై వారం రోజులు పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ ఫైర్ సేఫ్టీ హెడ్ జి రవీంద్రనాథ్,వివిధ విభాగాల హెచ్ఒడిలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నెల్లూరును స్మార్ట్ సీటిగా మార్చడమే నా లక్ష్యం

- సిటి అభివృద్ధికి రాష్టం,కేంద్రం నుండి నిధుల తీసుకొస్తా

నాతో పాటు ఖలీల్ మీకు అందుబాటులో ఉంటాం..

- వైఎస్సార్సీపీ నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్** (సార్వత్రిక ఎన్నికలయ్యాక నెల్లూరును నందనవనంలా, స్మార్ట్ సిటీగా మార్చడమే నా ఏకైక ధ్యేయంగా పని చేస్తానని పార్టీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు.నెల్లూరు సిటి నియోజకవర్గంలోని 50వ డివిజన్ లో ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, సిటి అభ్యర్థి ఎండి ఖలీల్ అహ్మద్ లు సంతపేట మార్కెట్ సెంటర్ లో ప్రచారం ప్రారంభించి వాడవాడలా ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ..ఇప్పటికే విద్యాకేంద్రంగా విరజిల్లుతున్న నెల్లూరు పరిశుభ్రతకు, పచ్చదనానికి మారుపేరుగా అవతరించడానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. నూరేళ్ల క్రితమే ఏర్పడిన నెల్లూరు మున్సిపల్ పరిధిలో ప్రజల సుఖమయ జీవితానికి కృషిచేసి నెల్లూరు బిడ్డగా మీ రుణం తీర్చుకుంటానని అన్నారు..50వ డివిజన్ లో ఐదేళ్లలో వైఎస్సార్సీపీ సర్కారు అనేక అభివృద్ధి పనులు చెసిందన్నారు.50వ డివిజన్ లో ఇప్పటి వరకూ ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ). నాన్ డీబీటీ ప్రక్రియల ద్వారా రూ.33.75 కోట్ల నిధులు ప్రజల కోసం వ్యయం ఈ ప్రభుత్వం చెసిందన్నారు.. ఇచ్చిన హామీ ప్రకారం రంగనాయకులపేట ఆలయం వద్ద రజకుల కోసం దోభీఘాట్ నిర్మాణం పూర్తి చెస్తామన్నారు.. 2019లో వార్డులో ఘోష హాస్పిటల్ ఏర్పాటుకు ముస్లిం సోదరుల విజ్ఞప్తి మేరకు పాత మున్సిపల్ ఆఫీసు దగ్గర భూమి కేటాయింపు జరిగిందని , ఆస్పత్రి నిర్మాణం పనులు 70 శాతం పూర్తయ్యాక మళ్లీ పనులు 2023లో మొదలయ్యాయాని గుర్తు చేశారు. 50 వార్డు ఇంచార్జీల వైఎస్సార్సీపీ బలిజ నేత కొణిదెల సుధీర్ ఇప్పటికే ఈయన బలిజలు, ఎస్సీలు, ముస్లింలను తనదైన శైలిలో పార్టీ వైపు సమీకరిస్తున్నారని తెలిపారు. పార్టీ ఎమ్మెల్సీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఆనం జయకుమార్ రెడ్డి, వార్డు కార్పొరేటర్ గుంజి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## వైసీపీ నేతల ఎన్నికల ప్రచారం కు విశేష స్పందన

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆత్మకూరు మున్సిపాలిటీ 12వ వార్డులో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ జందాలు, కరపత్రాలతో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను ప్రజలకు అందజేసి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డికి ఫాన్ గుర్తుకు ఓట్లేయాలని కోరారు. మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకుంటే మరిన్ని సంక్షేమ ఫలాలు అందుతాయని వారు పేర్కొన్నారు.మాజీ జెడ్పిటిసి సభ్యులు వైసిపి నాయకులు ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య,పట్టణ వైసీపీ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి , అభిరామ్ హాస్పిటల్ అధినేత, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కోడూరు శ్రావణ్ కుమార్ రెడ్డి , యువ నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి , మాజీ ఏఎంసి చైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డి,మరియు కౌన్సిలర్లు పోడమేకల పెంచలయ్య, మహబూబ్



బాషా, రాజశేఖర్, శివకోటా రెడ్డి, వైసిపి నాయకులు తోడేటి మణి, కొండా వెంకటేశ్వర్లు, వాసు, కొండా వెంకటేశ్వర్లు, చెరుకూరు అనిల్ కుమార్, గడ్డం దిలీప్, కేత రవి, కొప్పోలు వెంకటేశ్వర్లు, ఇందూరు సురేంద్ర రెడ్డి, వేము బాల చెన్నయ్య, రహీమ్, బొగ్గవరపు బాబు, కలామ్, జమీర్, బాబు, పవన్, సునీల్, రాంకి , హరికృష్ణ, కుమార్, నందవరపు ప్రతాప్, మహేష్, నరేష్, కిరణ్, మహిళా నాయకులు అపర్ణ, నదియా, లత, కల, దీక్షిత, గోవర్ధిని, సుజాత, సుబ్బమ్మ, సరస్వతి, పద్మ, కామాక్షి, శాంతి, పెంచలమ్మ, తిరుపతమ్మ, రమణమ్మ, వెంకటమ్మ, ధనమ్మ, షాకిరా, రమ్య, తులసి, మౌనిక, రమణమ్మ, ఆదిలక్ష్మి, వెంగమ్మ, గాయత్రి, మరియు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు,

# వైసీపీ నియంతృత్వానికి బుద్ధి చెబుదాం

- వైసీపీ పాలనలో ఇబ్బందులు పడుతున్న అన్నీవర్గాల ప్రజలు
- 47వ డివిజన్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టిన డాక్టర్ సింధూర నారాయణ
- సింధూరకు ఘన స్వాగతం పలికిన 47వ డివిజన్ ప్రజలు, టీడీపీ శ్రేణులు
- టీడీపీ ప్రభుత్వం వస్తే పెన్షన్లు రూ.4000 చేస్తాం
- చదువుకునే పిల్లలందరికీ రూ.15000 ఇస్తాం
- రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తాం
- విజన్‌తో ముందుకెళ్లే నేతలు చంద్రబాబు, నారాయణ
- రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి నారాయణ గెలిపించాలని కోరిన డాక్టర్ సింధూర



**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్ )**నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 47 డివిజన్ గిడ్డంగివీధి తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ సింధూర నారాయణ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌కు విచ్చేసిన సింధూరకు టీడీపీ శ్రేణులు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలమాలల, శాలవాలు వేసి సత్కరించారు. అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ క్రమంలో డాక్టర్ సింధూర నారాయణ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా డాక్టర్ పొంగూరు నారాయణను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. తమ ఇళ్ల వద్దకు వచ్చిన ఆమెను స్థానిక ప్రజలు అపురూపంగా ఆహ్వానించారు. తమ సమస్యలను ఆమెకు తెలియజేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో పడుతున్న ఇబ్బందులను చెప్పి... ఖచ్చితంగా రానున్న ఎన్నికల్లో డాక్టర్ పొంగూరు నారాయణ సార్‌నే గెలిపించుకుంటామని ప్రజలు ఆమెకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సింధూర నారాయణ మాట్లాడుతూ తమ పర్యటనలో భాగంగా ఆయా డివిజన్లకు వెళుతున్నప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని చెప్పారు. అన్నీ వర్గాల ప్రజలతో తాము మమేకమవుతూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్నామన్నారు. అయితే ఈ క్రమంలో వృద్ధులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో చిన్నచిన్న కారణాల వల్ల పెన్షన్లు కట్ చేయడం దారుణమని మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే రూ.4000 పెన్షన్ చేరేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావుతో పాటు 47వ డివిజన్ ఇన్‌చార్జ్ ధర్మవరపు గణేష్, అధికసంఖ్యలో టీడీపీ ఉమ్మడి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

చెప్పారు. ఎపిక్ కార్డుతో పాటు 10 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా చూపించి ఓటు హక్కు వినియోగించుకోవచ్చని కలక్టర్ చెప్పారు. ఈసీఐ గుర్తింపు పత్రాలు గల పాత్రికేయులకు కూడా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కల్పించనున్నట్లు పేర్కొన్నారు. రెండురోజుల్లో మీడియా వారికి ఈసీఐ అథంటికేషన్ పత్రాలు అందిస్తామని, ఈమేరకు పోస్టల్ బ్యాలెట్ అవసరమైన వారు నిబంధనల మేరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మే 3వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్లు ప్రింట్ అవుతాయని, కేటగిరిల వారీగా పోస్టల్ బ్యాలెట్లు అందిస్తామన్నారు. మీడియా, పోలీసు వారు ఆయా ఆర్వో కార్యాలయల్లోనే పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. సర్వీసు ఓటర్లు ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాల్లో మాత్రమే పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాట్లు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇస్తున్న కేంద్రాల్లో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, జనం రద్దీగల బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు మొదలైన ప్రాంతాల్లో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు వుందో తెలియజేసేలా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ చెప్పారు.

**ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలకు ముందస్తు అనుమతి తప్పనిసరిలి**

పత్రికలలో ప్రచురించే రాజకీయ ప్రకటనలకు ఎవరు ప్రకటనలు ఇస్తున్నారో వారి వివరాలు ప్రచురితమైన ప్రకటన క్రింది భాగంలో ప్రచురించాలన్నారు. అలాగే పత్రికలలో ప్రకటన ప్రచురితమైన 3 రోజుల్లోగా జిల్లా మెజిస్ట్రేట్ కు డిక్లరేషన్ అందజేయాలన్నారు.పాంప్లేట్స్,పోస్టర్లు ప్రింట్ చేసే ప్రింటర్లు డిక్లరేషన్ అంద జేయా లన్నారు. డిక్లరేషన్ ఇవ్వని వారిపై ఆర్‌పి యాక్టు 127ఎ ప్రకారం నోటీస్ లు ఇస్తామన్నారు. . ఎంసిఎంసి కమిటీ ద్వారా ఇప్పటివరకు 182 రాజకీయ ప్రకటనలు, ఐవిఆర్ఎస్ 9, టీవీ యాడ్స్ 3, ఎఫ్ ఎం రేడియో యాడ్స్‌కు ముందస్తు అనుమతులు మంజూరు చేసినట్లు చెప్పారు. 48 గంటల కంటే ముందుగానే అనుమతులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో జిల్లా యంత్రాంగానికి అన్నివిధాల సహకరిస్తున్న పాత్రికేయ మిత్రులకు కలెక్టర్ హరి నారాయణన్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

**జిల్లావ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు**

రూ.50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తుంటే ఆధారాలు తప్పనిసరి

జిల్లాలో 18 చెక్‌పోస్టులతో పాటు ఎస్ఎస్‌టి, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ముమ్మరంగా తనిఖీ చేస్తున్నట్లు కలెక్టరు పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.2.63 కోట్ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేసినట్లు చెప్పారు. రూ.50వేల కంటే ఎక్కువగా నగదు తీసుకెళ్తుంటే తగిన ఆధార పత్రాలు చూపించి తీసుకెళ్లొచ్చని, ఆధారాలు లేకుంటే సీజ్ చేయనున్నట్లు చెప్పారు. రూ.10లక్షల లోపు నగదు పట్టుబడితే జిల్లాస్థాయి గ్రీవెన్స్ కమిటీ పరిశీలించి రాజకీయ కోణం లేదని సరైన ఆధారాలు వుంటే నగదు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఎటువంటి ఆధారాలు లేకుండా రాజకీయ అవసరాలకు ఉపయోగపడే డబ్బు అని ధ్రువీకరణ అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామన్నారు. రూ.10లక్షలు దాటితే ఆదాయపన్నుశాఖ అధికారులకు అప్పగించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు 58 కేసులు నమోదు చేయగా, 35 పరిష్కరించామని, 23 స్క్రూటీనిలో ఉన్నట్లు చెప్పారు. పోలీసు చెక్‌పోస్టులతో పాటు నియోజకవర్గానికి 3 స్టాటిస్టికల్ సర్వయిల్ టీమ్స్ పనిచేస్తున్నాయన్నారు. వెబ్ కెమెరాలతో రికార్డు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కె సదారావు, సమాచారశాఖ ఇంజనీరు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణం చేసి చెప్తున్న.. అభివృద్ధి చేసి చూపిస్తా





**కెనాల్ పనులతో ప్రతి ఎకరాకు సాగునీరు**

**అధికారంలో ఉండి గత ఏడేళ్లుగా ఏమి చేసినట్లు**

**అభివృద్ధి కొరకు నెలదిసినందుకే గెంటేశారు**

**మర్రిపాడు ప్రజా గళంలో మాజీ మంత్రి ఆత్మకూరు టిడిపి**

**అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి**

**మర్రిపాడు మేజర్ న్యూస్:** ప్రమాణం చేసి చెప్తున్న ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని మాజీ మంత్రి ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. సోమవారం మర్రిపాడు మండలంలో జరిగిన ప్రజాగళం సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లు నియోజకవర్గానికి శాసనసభ్యులుగా పని చేసినప్పుడు ఎన్నో కార్యక్రమాలు చేసి 3600 కోట్లకు పైగా అభివృద్ధిని చేపట్టినన్నారు. ఇప్పటికి కూడా ప్రమాణం చేసి చెబుతున్న మిగిలిపోయిన పనులు కూడా తాను అధికారంలో రాగానే పూర్తి చేస్తానని కార్యకర్తలకు తెలియజేశారు. వెంకటగిరి నియోజకవర్గంలో పనిచేస్తున్నప్పటికీ పలు అభివృద్ధి కార్యక్రమాల కొరకై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని నిలదీసినందుకు తగు అన్యాయం జరిగిందన్నారు. ప్రజల కొరకు ప్రజల అభివృద్ధి కొరకు ఆనం కుటుంబం ఎల్లప్పుడూ ఉంటుందనేది ప్రతి ఒక్కరికి తెలుసునని తెలియజేశారు. అభివృద్ధి కొరకు నిలదీసినందుకే తమపై వేటు వేసినందున పేదల పక్షాన పాటుపడే తెలుగుదేశం పార్టీలోకి వచ్చామనే సంగతి ప్రతి ఒక్కరు గమనించాల్సిందిగా ఆయన అన్నారు. మర్రిపాడు మండలాన్ని విషయానికి వస్తే మోడల్ స్కూలుకు సంబంధించి తనపై కోర్టుకు వెళ్లారన్నారు. పేద మధ్యతరగతి కుటుంబం సంబంధించి శ్రమించి పాఠశాలలను తీసుకొస్తే తమపై కోర్టుకు వెళ్లి బురద చల్లారన్నారు. కస్తూరిబా గాంధీ పాఠశాల తో పాటు అగ్నిమాపక కేంద్రాన్ని తీసుకువచ్చిన దాఖలాలు కూడా తమ హయాంలోనే జరిగాయి అన్నారు. ఇప్పటికీ గత ఏడేళ్ల నుంచి ప్రతిపక్షంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వ ఎమ్మెల్యేలు సోమశిల హై లెవెల్ కెనాల్ పనులను కూడా పట్టించుకున్న దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. తాను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు 11 కోట్ల నిధులతో రహదారులు 9 కోట్ల నిధులతో బావులు విద్యుత్ సబ్‌స్టేషన్లు చేశామన్నారు. ఒక్క మర్రిపాడు మండలానికి తాను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు ఐదు సబ్ స్టేషన్లను తీసుకొచ్చిన ఘనతను గుర్తు చేశారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. అమ్మ ఒడి రైతు భరోసా పేరుతో వైసీపీ ప్రభుత్వం ఎంత మోసం చేసిందో ప్రజలు ఒక్కసారి గుర్తు తెచ్చుకోవాలని తెలిపారు. ప్రధానంగా లిక్కర్ స్కామ్ విషయంలో ప్రతి ఒక్కరు గమనించాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. ఎన్నాళ్ళు ఎన్నేళ్లు ప్రజలు వైసీపీ ప్రభుత్వంలో మోసపోతారని ఆరోపించారు. అందువలన రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఆలోచించి నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా తాను గెలిపిస్తే తప్పకుండా రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తారని మండల సమస్యలు పూర్తిగా నెరవేరుతాయి అని హామీ ఇచ్చారు. మండల కేంద్రమైన మర్రిపాడు లో జరిగిన ప్రజా గళం యాత్ర నెల్లూరు టు ముంబై జాతి రహదారి నుండి ర్యాలీగా బయలుదేరి ఏపులిగుంట రోడ్డు వరకు కొనసాగింది. అయితే ఈ ర్యాలీ పసుపుదండగా తయారయ్యడంతో వైసిపి నాయకుల కార్యకర్త గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. ఈ కార్యక్రమంలో ఉదయగిరి శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు కభ%శీ% విజయరామిరెడ్డి ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు ,చైర్మన్ గిరి నాయుడు బిజెపి జిల్లా అధ్యక్షులు కర్నాటి ఆంజనేయ రెడ్డి జనసేన నియోజకవర్గ నాయకులు నలిశెట్టి శ్రీధర్ మర్రిపాడు మాజీ మండల అధ్యక్షుడు పుట్టం బ్రహ్మానందరెడ్డి ఆత్మకూరు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ సర్దార్ బిజెపి నాయకులు కుడుముల సుధాకర్ టిడిపి నాయకులు ఆత్మకూరు టిడిపి అధ్యక్షులు చంద్రారెడ్డి బిజెపి నాయకులు కంది మల్లికార్జునరెడ్డి మర్రిపాడు మండల అధ్యక్షుడు ఆరికట్ల జనార్దన్ నాయుడు మండల టిడిపి నాయకులు శాఖమూరి నారాయణ మర్రిపాడు మాజీ ఎంపీపీ కటారి రమణయ్య చాబోలు సర్పంచ్ పుట్టం శ్రీనివాసులు రెడ్డి టైగర్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 80వేల ఇళ్లు తిరిగా..

చేసుకుంటూ జీవనం గడుపుతుంటారన్నారు. ఇలాంటి ఏరియాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయాలన్నారు. నెల్లూరులోని మొత్తం 94వేల ఇళ్లలో సుమారు 80వేల ఇళ్ల వరకు డోర్ టూ డోర్ తిరిగానని తెలిపారు. మరో 14 వేల ఇళ్లను తిరగాలని...వాటిని కూడా ఎన్నికల లోపల కంప్లీట్ చేస్తానని చెప్పారు. ప్రధానంగా యలమవారిదిన్నె, 51వ డివిజన్, సర్వేపల్లి కాలువ కట్ట, పెన్నా రివర్ కట్ట, కుసుమ హరిజనవాడ, ధీనదయాళ్ నగర్ ఇటువంటి ఏరియాల్లో వారి ఇన్‌కమ్ చాలా తక్కువని... ఎందుకంటే చదువుకున్న వారి సంఖ్య కూడా స్వల్పంగా ఉంటుందన్నారు. ఇప్పుడు పరిస్థితు మారాయని కొంత మంది పిల్లలు బాగా చదువుకుంటున్నారని...మిగతా వారికి కూడా ప్రభుత్వం సపోర్ట్ చేయాలన్నారు. ముఖ్యంగా.. నిరపేదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాయని తెలిపారు. వృద్ధుల 3వేల పెన్షన్ ని 4వేలు, వికలాంగులకి రూ. 6వేలు, 18 ఏళ్లు దాటిని ప్రతీ పేద మహిళలకి నెలకి రూ. 1500 రూపాయలు, నిరుద్యోగ భృతి ఇలా ఎన్నో మంచి కార్యక్రమాలను చంద్రబాబు మేని ఫెస్టోలో తీసుకువస్తున్నారన్నారు. ప్రభుత్వం అంటే ఒక డెవలప్ మెంట్ చేయాలి, మరో పక్క సంక్షేమం చేయాలన్నారు. అలాగే పిల్లల భవిష్యత్ బాగుండాలంటే...రాష్ట్రంలో పరిశ్రమలు రావాలి... రియల్ ఎస్టేట్ పెరగాలి...వ్యాపారాలు బాగా జరగాలన్నారు. ఏ తల్లిదండ్రులైనా తన బిడ్డలు మంచి ఉద్యోగాలు, బాగా వ్యాపారాలు చేసుకొని స్థిరపడాలనే కోరుకుంటారన్నారు. నెల్లూరులో అరాచక పాలన కారణంగా...వ్యాపారస్తులు ఎవరు కూడా ప్రశాంతంగా వ్యాపారాలు చేసుకోలేకపోతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పోటీ చేస్తున్నామని... ప్రజలందరూ మే 13న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును సైకిల్ కి గుర్తుకి వేసి...గెలిపించాలని అభ్యర్థించారు. కేంద్రం నుంచి వేమిరెడ్డి, రాష్ట్రం నుంచి నేను పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి... భారతదేశంలోనే నెల్లూరు నగరాన్ని నెం. 1 మోడల్ సిటీగా చేసి చూపిస్తామని నారాయణ ప్రజలకి హామీ ఇచ్చారు.

## వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో

## కొనసాగుతున్న చేరికలు



**కోవూరు (మేజర్ న్యూస్ )**కోవూరు నియోజకవర్గ ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్యర్యంలో టీడీపీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. సోమవారం దాదాపు 4 మండలాల పరిధిలో 100 కుటుంబాల వరకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు లేగుటపాడులోని క్యాంప్ ఆఫీస్లో ప్రశాంతిరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఇందుకూరుపేట మండలం రాపూరు గ్రామానికి చెందిన ముంగర గోపాల్యాదవ్, పాశం రాజేష్ ఆధ్వర్యంలో దాదాపు 60 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఎస్కే దిల్షాద్ బేగం, బెల్లంకొండ కృష్ణకుమార్, బెల్లంకొండ గోవర్ధన్, నాగేంద్ర తదితరులు ఉన్నారు. అదేవిధంగా విడవలూరు మండలం చౌకిచర్ల గ్రామం నుంచి ఓగు నాగేశ్వరరావు, శ్రీనివాసులు, సురేష్, ఆధ్వర్యంలో సుగుణమ్మ, వెంకయ్య, వెంకటసుబ్బయ్య, సుధాకర్, పోలయ్య, ఇతర ముఖ్య నాయకులు పార్టీలో చేరారు. అదేవిధంగా కొడవలూరు మండలం ఆలూరుపాడు గ్రామం నుంచి దేగ రవికుమార్ ఆధ్వర్యంలో శివకుమార్, చిన్నమస్తాన్, పెద్దమస్తాన్, గాలి హరి, ఇతర గ్రామస్థులు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వారందరికీ ప్రశాంతిరెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు తప్పకుండా కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసేలా క్షేత్రస్థాయిలో ప్రజలకు చైతన్యవంతులను చేయాలని సూచించారు.